

## సుందరపల్లిలో మంత్రికి తులాభారం

**పామర్రు, ప్రభ న్యూస్ :** కే.గంగవరం మండలం సుందరపల్లిలో మన గ్రామం మన సుభాష్ కార్యక్రమం పేరిట మంత్రి వాసంశెట్టి సుభాష్ కూటమి నాయకులతో కలిసి పర్యటించారు. కార్యక్రమానికి జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఎంపిటిసి తాడాల జానకీ రామ్(రాజు) ఆధ్వర్యం వహించారు. సుందరపల్లికి చెందిన సలాది సత్తిబాబు మంత్రి సుభాష్‌కోసం శ్రీకనకదుర్గమ్మవారికి పటికీబెల్లంతో తులాభారం ఇస్తానని మొక్కుకోవడంతో సత్తిబాబు కోరిక మేరకు తులాభారంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. అనంతరం పంచాయతీవద్ద కూటమి నాయకులతో గ్రామసమస్యలపై కేటాయించాల్సిన నిధులు, అభివృద్ధి పనుల గురించి సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సలాది లక్ష్మీశిరీష సాధు, కూటమి నాయకులు కర్రి చిట్టిబాబు, శీరెడ్డి సత్తిబాబు, సిర్రా రాజ్‌కుమార్, మోర్త రవి, శ్రీను, అడబా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రావులపాలెం,ప్రభన్యూస్ :** జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదుచేశారు. పోలీసులు వివరాలు ప్రకారం.. రావులపాలెం శివాలయం వీధికి చెందిన పెనుమత్స శివరామరాజు(60) రావులపాలెంలో లక్కీ దాబానందు సప్లయర్గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో టీ తాగడానికి దాబాకు సమీపంలో ఉన్న టి సెంటర్‌కు వచ్చి టీతాగి తిరిగివెళుతున్నాడు. ఈ సమయంలో .రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ ఆయన్ని ఢీకొనడంతో బలమైన గాయాలే.. అక్కడికక్కడే మృతిచెందాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ సీఐ శేఖర్ బాబు తెలిపారు.

## ఐ.పోలవరం ఎంపీడీవోగా శర్మ బాధ్యతలు



**ఐ పోలవరం, ప్రభన్యూస్ :** ఐ పోలవరం ఎంపీడీవోగా డిఎల్ఎస్ శర్మ బాధ్యతలు చేపట్టారు. గొల్లప్రోలు నుండి ఐ.పోలవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బదిలీపై వచ్చారు. పరిపాలన వ్యవహారాల్లో చక్కటి అనుభవం, నేర్పరితనం ఉంది. గతంలో పెద్దాపురం, మెట్ట ప్రాంతాల్లో పనిచేసిన తీరు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సైతం ప్రశంసలు పొందారు. మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన శర్మకు మండల పరిషత్ సూపర్డెంట్ లక్ష్మి రెడ్డి, ఈఓపిఆర్‌డి స్పర్జన్, గ్రామ కార్యదర్శులు రవిరాజు, రాజేష్, మూర్తి, భారతి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఐ పోలవరం మండలానికి నియమించిన జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుకు ఎంపీడీవో శర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఐ.పోలవరం మండల మండల పరిషత్ ఇంజనీరింగ్ అధికారిగా నరహరి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో పంచాయతీరాజ్ శాఖ తాళ్లరేవు మండలం ఏ.ఈగా పనిచేశారు.

## పోలిశెట్టి ట్రస్ట్ ఆసరా పంపిణీ



**పామర్రు, ప్రభన్యూస్:** కే.గంగవరం మండలంలో మందపల్లి రాజు (కుడుపూరు), మోర్త ప్రశాంత్‌కుమార్(శివల), గొల్ల శ్రీనివాసరావు (మాలపాడు), పులపకూర సోమాలమ్మ(వేగాయమ్మపేట) తదితర కుటుంబాలను పోలిశెట్టి లక్ష్మీసుబ్బారావు మెమోరియల్ చారిటబుల్ ఫౌండేషన్ ఆసరా పథకంకింద చైర్మన్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గుబ్బల శ్రీనివాస్, చిర్రా రాజకుమార్, చోడిశెట్టి శ్రీను, ముంగి రమేష్‌బాబు, పోలిశెట్టి పెదబాబు, సత్తిబాబు, కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణను అడ్డుకోవడానికి మాలలు త్యాగాలకు సిద్ధంకావాలి

### జేఏసీ నాయకుల పిలుపు



**మలికిపురం, ప్రభన్యూస్:** రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్‌సి వర్గీకరణను అడ్డుకోవడానికి మాలలు త్యాగాలకు సిద్ధం కావాలని మాలల న్యాయ పోరాట సమితి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు మలికిపురం జీపీఆర్ గ్రౌండ్స్‌లో మంగళవారం రాజోలు, మామిడికుదురు, మలికి పురం, సఖినేటిపల్లి మండలాల మాలల న్యాయ పోరాట సమితి జేఏసీ నాయకుల సమావేశం నాలుగు మండలాల అధ్యక్షులు చింతా రాజబాబు ఆధ్వర్యంలో గెడ్డం ఫిలిప్‌రాజు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అంబేద్కర్, పీవీ.రావు చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వేసిన రివ్యూ పిటీషన్లను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంపై జేఏసీ నాయకులు తీవ్ర అసంతృప్తి, నిరసన వ్యక్తం చేసారు.వర్గీకరణను అడ్డుకోవడానికి మరింత ఉద్య మిస్తామన్నారు. అనంతరం నాలుగు మండలాల జేఏసీ కమిటీ ఎంపిక జరిగింది. నాలుగు మండలాల జేఏసీ ప్రధాన కార్యదర్శిగా మట్టా ఏడుకొండలు, ట్రెజరర్‌గా బత్తుల జనార్ధనరావు, ఉపాధ్యక్షులుగా కలిగితి పల్లంరాజు, రాపాక మహేష్, జాయింట్ ట్రెజరర్‌లుగా గెడ్డం ఫిలిప్‌రాజు,చిలకపాటి శ్రీధర్, రాపాక శ్రీరామ్మూర్తి, జాయింట్ కార్యదర్శులుగా నల్లి శివకుమార్, ఈద రవిరెడ్డి, జిల్లెళ్ళ వినోద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కొల్లాబత్తుల సతీష్, నెల్లి దుర్గాప్రసాద్, కొల్లాబత్తుల నాని, కుసుమ చింటూ, నల్లి వెంకటేశ్వరరావు, కుసుమ పెరుమాళ్ళకుమార్, డ్రాఫ్టింగ్ కోఆర్డినేటింగ్ ఓవరాల్ ఇన్‌చార్జ్‌గా బత్తుల మురళీకృష్ణ,పొలిట్‌బ్యూరో కోఆర్డినేటర్‌గా నల్లి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.నాయకులు పాల్గొన్నారు.

# ఈ-పంట నమోదులను ప్రదర్శిస్తాం..




**అంబాజీపేట, ప్రభన్యూస్:** ఇ-పంట నమోదు జాబితాలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాలు ఆర్‌బీకేలవద్ద రెండురోజుల్లో ప్రదర్శించనున్నట్లు పి.గన్నవరం ఏడీఏ ఎస్‌వి.రామ్మోహన్‌రావు తెలిపారు. చిరతపూడి, ఇసుకపూడి సర్పంచ్‌లు కోట బేబీరాణి, తరపట్ల మోహన్‌సింగ్ బాబూరావుల అధ్యక్షతన ఏఓ సిహెచ్‌డి.విజయకుమార్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పంటనమోదు చేసిన రైతుల జాబితాలను గ్రామసభల్లో ప్రదర్శిస్తామన్నారు. రైతులకు ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చన్నారు. ఏఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చెట్లు పిడుగుపాటు, తెగుళ్ళవల్ల చనిపోతే ఆ స్థానంలో కొత్తమొక్కలు వేసుకునేందుకు రాయితీలు ఇస్తున్నామన్నారు. కొబ్బరినిల్వ చేసుకవడానికి ప్యాక్‌హౌస్‌ల నిర్మాణానికి సుమారు రూ.2లక్షలు వరకు రాయితీ, కూరపాదులు, పందిరి ఏర్పాటుకు రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైస్‌ఎంపిపి నేతల నాగరాజు, ఏఈఓ డి.దుర్గారావు, వీహెచ్‌ఏలు ఎం.రవితేజ, రైతులు లూటుకుర్తి నాగేశ్వరరావు, బొడ్డు వెంకన్న, దారపురెడ్డి శ్రీనివాసరావు, నక్కా సత్యనారాయణ, కడలి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెం సబ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే దేవ



**మలికిపురం, ప్రభ న్యూస్:** రాజోలు నియోజకవర్గ పరిధి గొల్లపాలెంలోని ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పరిశీలించారు. ప్రస్తుతం ఈ సబ్‌స్టేషన్‌మీద హెవీలోడ్ పడడంవల్ల లోవోల్టేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు మొరపెట్టుకోవడంతో ఆయన సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు.ఈ సమస్య పరిష్కారానికై విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి తక్షణం సబ్‌స్టేషన్ కెపాసిటీ పెంచేవిధంగా చర్యలుతీసుకోవాలని ఎమ్మెల్యే దేవ అధికారులకు సూచించారు. ఏపి మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, ఎంపిపి మేడిచర్ల సత్యవాణి రాము, చాగంటి స్వామి పాల్గొన్నారు.

**NAME CHANGE**

I, BATHULA SASYA SYAMALA (Old name) D/O CHINA SUBRAHMANYAM R/o 24-1-4 Katcheri peta, ols bus stand road, Kakinada. Changing my name from **BATHULA SASYA SYAMALA** to MOKA SASYA SYAMALA D/O CHINA SUBRAHMANYAM, hence forth being called as **MOKA SASYA SYAMALA** (Newname) for all purposes.

**ప్రకటన**

మా క్లయింట్ అనగా జూపూడి వెంకటేశ్వర రావు గారి కుమారుడు అశోక్‌బాబు, డోర్‌నెం. 7-18-1, బండారు వారి వీధి, రాజమహేంద్రవరం వారి సంజాయిషీమీద తెలియజేయునదేమనగా

మా క్లయింట్ కు భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన పాస్‌పోర్టు నెం. L3606217 నందు వారి భార్య గారి పేరు పొరపాటున LUPUDY MADHAVI గా ఉదహరించినారు. కావున సదరు సవరణ నిమిత్తం LUPUDIకి బదులు JUPUDY గా సవరణకు పాస్‌పోర్టు అధారిటీ, విశాఖపట్నం వారి వద్ద అర్జీ దాఖలు చేసినారు కావున ఎవరికైననూ అభ్యంతరములు ఉన్నయెడల వారం రోజులులోగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికీ ఎటువంటి అభ్యంతరములూ లేవని భావించగలరు.

రాజమండ్రి
ది. 29-05-2024

వి. శ్రీనివాసరావు,
అడ్వకేట్
17-31-8, టీచర్స్‌కాలనీ
సీతంపేట, రాజమండ్రి, ఫోన్: 9948520147

**పబ్లిక్ నోటీసు**
**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.,**
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC - CS/006/2015
H.O: ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521225,
Phone: 0866-6650307
B. O: ABC-CS, D.NO 86-10-04/1, VadrevuNagar, GVS Apparao Street, Tilak Road, Rajamahendravaram, East Godavari District. Pin -533103, PHONE -0883-2472468

ఈ ప్రకటన లోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటి నందు తనఖా పెట్టి సొసైటి నుంచి అప్పు పొందుటకు ధరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.NO | Applicant Name& Present Residence Address | Description of the property |
|---|---|---|
| 1. | Vedula Satyanarayana Murthy, GL:74850 S/O Vedula RAMARAO Ph: 9959430927 ,8639818666 | The property an extent of 200 Sq.Yards House site along with RCC roofed Ground and First floor residential building therein, in Old RS No105, Plot No.23, New RS No105/2A, old D.No.1-133, New D.no 2-49, PR No.76/2004, Asst No 240, Palangi (V), Undarjavaram (M), East Godavari Dist, Pin -534216 Value Rs.30.34 Lakhs |

Rajamahendravaram
08-10-2024

Branch Manager
YARRAMILLI. NAGABHUSHANAM
Phone -0883-2472468, Cell: 7989065469

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 23.10.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511541 | వేములపూడి రాజేష్ | తండ్రి శివ | 3-102, ఎస్‌సి కాలనీ, ఇబిసి కాలనీ, క్రిష్ణాపురం, తొండంగి మండలం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ -533408 | 17/05/2024 | 130501.54 |

**వేలం తేది : 23.10.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్